బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించండి

మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు



ర్యాలీలో అభివాదం చేస్తున్న రాంచందర్‌రావు, సినీనటి మాధవిలత

మల్కాజిగిరి: కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారం చివరిరోజు మల్కాజిగిరి నుంచి అల్వాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీన జరిగే ఎన్నికలు కీలకమని ఓటర్లు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. మల్కాజిగిరిలో సుస్థిరత, అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు. ర్యాలీలో బీజేపీ జాతీయ నాయకుడు డాక్టర్ సంబిత్ పాత్ర, సినీనటి మాధవిలత, ఆర్‌కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చివరి రోజు జోరుగా ర్యాలీలు

గౌతంనగర్: కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఎన్. రాంచందర్‌రావు కోరారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



బోడుప్పల్: కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు అన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలకు ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి వజ్రేష్‌యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, కో ఆప్షన్ సభ్యురాలు బద్దుల సుగుణ సత్యనారాయణ, నాయకులు తూర్పాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసుకోవాలి



బోడుప్పల్: విద్యార్థులు చిన్నతనం నుంచే తమ ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. గోపాల్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులకు వివిధ ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పన బీఆర్ఎస్ ఘనతే..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఇందిరానెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: ఇందిరానెహ్రూనగర్‌లో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్. జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత యాదవ్ హాజరయ్యారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ కాలనీలో శ్రీసాయి శ్రీనివాస క్యాటరింగ్ నిర్వాహకులు గురుస్వామి వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజకు హాజరై పూజలు చేశారు.

ఉత్సాహంగా పాదయాత్ర

మల్కాజిగిరి: ప్రచారం ముగింపు రోజున బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి మౌలాలి నుంచి మీర్జాలగూడ వరకు నిర్వహించిన పాదయాత్ర విజయవంతంగా సాగింది.



మాట్లాడుతున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్



గౌతంనగర్‌లో జరిగిన అయ్యప్ప పూజలో మర్రి రాజశేఖర్‌రెడ్డి



పాదయాత్రలో మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలో ప్రచారం

అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉంటా..

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారంలో చివరి రోజైన మంగళవారం ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఏఎస్‌రావునగర్ నుంచి ప్రారంభమై ఈసీఐఎల్ చౌరస్తా, కాప్రా, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ చౌరస్తాల మీదుగా సాగింది. రాగిడి లక్ష్మారెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పార్టీల నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సైనిక్‌పురి చౌరస్తా నుంచి భారీ ర్యాలీ

కాప్రా: తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డితో కలిసి కాప్రా డివిజన్ సైనిక్‌పురి చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

కార్యకర్తలు నా బలం.. బలగం..

తనకు టిక్కెట్ కేటాయించినప్పటి నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తనను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కడుపులో పెట్టుకుని చూసుకుంటూ ప్రచారంలో పాల్గొన్నారని, ప్రతి కార్యకర్త చేసిన కృషిని తాను మర్చిపోనని, అందరికీ అండగా ఉంటానని బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

మల్లాపూర్, నాచారంలో బైక్ ర్యాలీ

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ మంగళవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో వెయ్యి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం రెండు నెలలుగా పాటుపడుతున్నామని తెలిపారు. బైక్ ర్యాలీ లో నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్‌లు గల్లంతు

కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు కూడా రావొద్దని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమైందన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్‌లో బైక్ ర్యాలీలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



నాచారంలో బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

ఉప్పల్: గెలిపిస్తే ప్రతి ఇంటికీ ఆరు గ్యారంటీలు తప్పకుండా అందిస్తామని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్‌లో పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రమాణం చేశారు. ప్రమాణ పత్రాన్ని అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ ప్రజలు తనమీద నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆరు పథకాలు అందేవిధంగా కృషి చేస్తానన్నారు. 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు.

ఉద్యమకారులతో కలిసి ఇంటింటికీ..

రామంతాపూర్: పరిధిలోని కేసీఆర్‌నగర్‌లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సీనియర్ కాంగ్రెస్ నేత సైదయ్య యాదవ్ పలువురు ఉద్యమకారులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాల్సిందిగా కోరారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మల్లాపూర్: ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మల్లాపూర్‌లో ప్రచారం చేశారు. అనంతరం నెమలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూరుస్తుందన్నారు. పరమేశ్వర్‌రెడ్డిని ప్రజలే గెలుపించుకుంటారన్నారు. కార్యక్రమంలో పీజీ సుదర్శన్, నూసత్రఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, పంజాల శ్రీను, సురేష్‌గౌడ్, శివరాజ్‌సింగ్, జహంగీర్, జానీ గౌడ్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు





పరమేశ్వర్‌రెడ్డి గెలుపించుకుందామని అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉప్పల్‌ను అభివృద్ధి చేసింది నేనే.. గెలిచేదీ నేనే..

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



రామంతాపూర్ నుంచి ఉప్పల్ ర్యాలీలో ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ చేతన హరీష్, బండారి శ్రీవాణి





ఉప్పల్: ఉప్పల్‌లో బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మంగళవారం భారీ రోడ్ షో నిర్వహించారు. ఆయన వెంట కార్పొరేటర్లు చేతన హరిష్, బండారి శ్రీవాణి ఉన్నారు. పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ రోడ్‌షో రామంతాపూర్ నుంచి ప్రారంభమై హబ్సిగూడ మీదుగా ఉప్పల్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవ కోసం పరితపిస్తూ అందుబాటులో ఉంటానని, కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే ఇళ్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రభాకర్ ఎన్నికల హామీలు..

కాప్రాలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తా, నియోజకవర్గంలో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూసుకుంటా, చెత్త డంపింగ్ సమస్యను పరిష్కరిస్తా, ఆగిపోయిన, నత్తనడకన సాగుతున్న అభివృద్ధిని తిరిగి పరుగులు పెట్టిస్తా అన్నారు.

ఆరు గ్యారంటీలతో గెలుపు ఖాయం



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలతో ఆ పార్టీ గెలుపు ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, బీఆర్ఎస్ నాయకురాలు బొమ్మక్ జయమ్మ, వారి కుమారుడు బొమ్మక్ సాయికిరణ్ మంగళవారం వజ్రేష్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు తోటకూర రవీందర్‌యాదవ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



బోడుప్పల్: ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. అందరం ఓటేద్దాం.. మా తల్లిదండ్రుల చేత ఓటు వేయిస్తాం అనే నినాదంతో మంగళవారం జేజీఆర్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సమాజ హితం కోరే వ్యక్తులకు ఓటేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులచే ఓటు వేయిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.